# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025 పేజీలు: 5




## తిమ్మాపురంలో భారీ చోరీ

అడ్డతీగల: మనం న్యూస్: ఏజెన్సీ అడ్డతీగల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బుధవారం ముమ్మిడి నంది బాబు అనే వ్యక్తి ఇంట్లో భారీ చోరీ జరిగినట్లు అడ్డతీగల సీఐ నరసింహమూర్తి తెలిపారు. శివరాత్రి పర్వదినం కావ డంతో కుటుంబ సభ్యులంతా వేరే ప్రాంతానికి శివరాత్రి ఉత్సవాలకు వెళ్లడంతో ఇంటి తలుపులు పగలగొట్టి సుమారు నాలుగు లక్షల విలువైన ఆరు కాసుల బంగారంతో పాటు 50 వేల రూపాయల నగదును కూడా గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు వెల్లడించారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహమూర్తి పేర్కొన్నారు.

## సజావుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

# ఎన్నికల పోలింగ్

- విశాఖపట్టణం జిల్లాలో 87.57 శాతం, ఉత్తరాంధ్రలో 92.40 శాతం ఓటింగ్ నమోదు
- ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- జిల్లాలో పోలింగ్ సరళి, ఇతర పరిస్థితులను సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం. నాయక్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 27 మనం న్యూస్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. గురువారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4.00 గంటల వరకు జరిగింది. ఉదయం నుంచే అన్ని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని కేంద్రాల వద్దా పటిష్ట ఏర్పాట్లు చేసింది. విశాఖపట్టణం జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాల పరిధిలో 5,529 ఓటర్లు ఉండగా సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 4,842 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో 87.30 శాతం ఓటింగ్ జరిగింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల్లో 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటేశారు. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 92.40 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, విశాఖపట్టణం జిల్లాలో జరిగే ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. అలాగే డాబాగార్డెన్స్ పరిధిలోని ప్రేమ హైస్కూల్, ఏయూ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సహాయక రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఎప్పటికప్పుడు పోలింగ్ శాతం వివరాలను సేకరించి రిటర్నింగ్ అధికారికి నివేదించారు.

### జిల్లాలోని పరిస్థితిని సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం. నాయక్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను, ఇతర పరిస్థితులను పరిశీలకులు ఎం.ఎం. నాయక్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తో కలిసి ఏయూ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకొని జిల్లా, ఉత్తరాంధ్ర పరిధిలోని

...మిగతా 2లో



## స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులు భద్రం

### అభ్యర్థుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 27 మనం న్యూస్:- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వినియోగించిన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు వేసిన బ్యాలెట్ పేపర్లలో కూడిన బాక్సులు గురువారం రాత్రికి ఏయూలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ వద్దకు చేరుకోగా వాటిని పరిశీలించి స్థానిక అధికారులు స్వీకరించారు. అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. బ్యాలెట్ పేపర్లలో కూడిన బాక్సులను భద్రపరిచిన గదులకు అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి సీలు వేశారు. ఎన్నికల కమిషన్ పేర్కొన్న అన్ని రకాల నింబంధనల్లి పాటించి సంబంధిత ప్రక్రియలను పూర్తి చేసారు. మరలా వాటిని మార్చి 03వ తేదీన అభ్యర్థుల సమక్షంలో తెరవనున్నారు.**



## విశాఖలో 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభం

### నగర ప్రజల అభిప్రాయం ముఖ్య భూమిక

### జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ.

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 మనం న్యూస్: విశాఖ నగరంలో జీవీఎంసీ పరిధిలో 2024 సంవత్సరంనకు సంబంధించి స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, విశాఖ నగర ప్రథమ స్థానం లక్ష్యంగా జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని, విశాఖ నగర ప్రజల అభిప్రాయ సేకరణ ముఖ్య భూమికని, అందుకు విశాఖ నగర ప్రజలు తమ అమూల్యమైన అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ లో తెలియపరచాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ గురువారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ నగరంలో 2024 సంవత్సరం

...మిగతా 2లో

# సజావుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

మొదటి పేజీ తరువాయి

ఇతర జిల్లాల్లో జరుగుతున్న పోలింగ్ తీరును పర్యవేక్షించారు. రిటర్నింగ్, సహాయక అధికారులకు, ఆయా జిల్లాలో పరిధిలోని ఏఆర్వోలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

**ఉత్తరాంధ్ర పరిధిలో 92.40 శాతం...**

**విశాఖ జిల్లాలో 87.57 శాతం**

ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92.40 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా 5,529 ఓటర్లు కలిగిన విశాఖపట్టణం జిల్లాలో 4,842 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 87.57 శాతం ఓటింగ్ నమోదైంది. విజయనగరం జిల్లాలో 5,223 మంది ఓటర్లు ఉండగా 4,912 మంది ఓటేశారు. 94.05 శాతం పోలింగ్ నమోదయ్యింది. పార్వతీపురం జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదవ్వగా 2,333 ఓటర్లకు గాను 2,187 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 2,885 ఓట్లు ఉండగా 2,776 పోలయ్యాయి. 96.22 శాతం పోలింగ్ జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,488 మందికి గాను 1,310 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. 88.04 శాతం పోలింగ్ నమోదైంది. శ్రీకాకుళం జిల్లాలో 5,035 మంది ఓటర్లు ఉండగా 4,769 మంది ఓటేయ్యగా 94.72 శాతం పోలింగ్ నమోదయ్యింది.

**ఎన్నిక సజావుగా జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశాం : రిటర్నింగ్ అధికారి**

ఉత్తరాంధ్రలోని విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో 123 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. పోటీలో పది మంది ఉన్నారని, 22,493 మంది ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. గురువారం ఉదయం ఆంధ్రా యూనివర్శిటీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస వసతులు కల్పించామని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. అన్ని జిల్లాల పరిధిలో పోలింగ్ నెమ్మదిగా ప్రారంభమైనప్పటికీ క్రమేణా జోరందుకుందని వివరించారు. విశాఖపట్టణం జిల్లాలో సున్నితమైన కేంద్రాలు ఎక్కడా లేవని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా కలెక్టర్ చెప్పారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

# కేజీహెచ్లో శిశువుల మార్పిడి కలకలం

విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో శిశువుల మార్పిడి ఘటన కలకలం రేపింది. నిన్నరాత్రి గైనికాలజీ వార్డులో ఓ శిశువును ఒక కుటుంబానికి బదులుగా మరో కుటుంబానికి అప్పగించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మార్పిడి విషయం తెలియగానే తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది తల్లిదండ్రులను సముదాయించేందుకు ప్రయత్నించినప్పటికీ, వివాదం మరింత ముదిరింది. సంఘటనపై తీవ్రంగా స్పందించిన కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. శివానంద్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై స్పష్టత తీసుకురావడానికి ఏడు మంది అధికారులతో ప్రత్యేక విచారణ కమిటీను ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో ఎక్కడ తప్పిదం జరిగిందో స్పష్టత రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. బాధిత తల్లిదండ్రులు తమ అసలైన శిశువు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది డీఎన్ఏ పరీక్షల సహాయంతో నిజమైన తల్లిదండ్రులను గుర్తించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్

దేవీపట్నం:మనంన్యూస్:ఫిబ్రవరి 27:అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం ఇందుకూరు పేట జడ్పీ హైస్కూల్ నందు జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటింగ్ కేంద్రం వద్ద ఓటు వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నామని తెలిపారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మండలం,ఇందుకూరు పేట జడ్పీ హైస్కూల్ నందు జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటింగ్ కేంద్రం వద్ద ఓటు వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నామని తెలిపారు. ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# విశాఖలో 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, అందుకు సంబంధించి విశాఖ నగరంలో నిత్యం ప్రతి ఇంటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, రోడ్లు, కాలువల పరిశుభ్రత, మార్కెట్లు, బజార్లు, పార్కులు,ఉద్యానవనాలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో అధికారుల పరిశుభ్రతా నిర్వహణ, రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్) కేంద్రాలు వాటి వినియోగం గురించి ప్రజలకు అవగాహన,పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రత, వాటి నిర్వహణ, పారిశుద్ధ్య పనుల ఫిర్యాదులపై అధికారుల స్పందన, పనితీరుపై ప్రజల సంతృప్తి తదితర అంశాలపై విశాఖలో స్వచ్ఛ సర్వేక్షన్ కొరకు పలు ప్రశ్నలకు గానూ ప్రజల నుండి ప్రజా అభిప్రాయ సేకరణ ప్రారంభమైందన్నారు.

ఆయా ప్రశ్నలపై ప్రజాభిప్రాయ సేకరణ స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా, అలాగే స్వచ్ఛత యాప్, వెబ్సైట్ లింకు ద్వారా సేకరిస్తుందన్నారు. ఇప్పటికే విశాఖ నగరం



దేశంలోనే పరిశుభ్ర నగరంగా 4వ స్థానాన్ని పొంది ఉన్నదని, విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుటకు జీవీఎంసీ యంత్రాంగం నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుతుందన్నారు. విశాఖ నగర అభివృద్ధి దృష్ట్యా నగర ప్రజలు ఈ ప్రశ్నలకు స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా మీ వద్దకు వచ్చినప్పుడు అలాగే స్వయంగా మీరే ఈ జ్టిఇట//ట్ఱుఱుఱచ్చ్ు.ొటజ/జ్చ్ఛుభీచ్ఛిఛిజు లింకు నందు గాని లేదా ఖిర్చ్ఛిజిట్చు కౌఫ్ఠఅ యాప్ ద్వారా గాని మీ ఫోన్లో ఖ్కీ ( ఒన్ టైమ్ పాస్ వర్డ్) ను నమోదు చేసి తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలిపి విశాఖ నగర అభివృద్ధికి, విశాఖ నగరం దేశంలోనే ప్రథమ స్థానం లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు. ఈ విషయమై ప్రజల అవగాహన కొరకు వార్డు కార్యదర్శులు అన్ని సచివాలయాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్నారని, వారి సేవలను నగర ప్రజలు వినియోగించుకుంటూ స్వచ్ఛ విశాఖ లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ విశాఖ నగర ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



రంపచోడవరం:మనంన్యూస్: ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరంనియోజకవర్గం, రాజవొమ్మంగి మండలం లో ఎంపిపి స్కూలు లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.

# డాక్టర్ మణి భూషణ్ సంస్థ వి.టి.టి.ఎఫ్
# పర్యాటక అభివృద్ధిలో అజరామర సేవలు




విశాఖపట్నం ఫిబ్రవరి 27 మనం న్యూస్ :ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ద్వార ఎన్నో పర్యాటక అభివృద్ధి అజరామర సేవలు, అఖండ మహాభారతావని లో ఎల్లలు లేని విదంగా జరుగుతున్నాయని, సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్, ప్రముఖ దర్శకుడు , జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గురువారం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే స్వచ్ఛంద సేవాసంస్థల వేడుక ' ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం ' అని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వార పర్యాటక అభివృద్ధి కోసం ఎన్నో లఘు చిత్రాలు , డాక్యుమెంటరీలు , రీల్స్ , ఫోటో టూర్ గైడ్ పుస్తకాలూ , గైడ్ బుక్స్ , సావనీర్ బుక్స్ , కాఫీ టేబుల్ బుక్స్, రూట్ మ్యాప్స్, పర్యాటక జ్ఞాపికలు , హస్తకళా వస్తువులు , టూరిజం రుచులు , అవగాహన సదస్సులు , చిల్డ్రన్ విజ్ఞాన విహార యాత్రలు , ప్రకృతి మరియు పర్యావరణం పై ప్రజల్లో చైతన్య సదస్సులు , మన భారతీయ సంస్కృతి సంప్రాదయాలకు , కళలకు ప్రోత్సాహం కోసం ప్రతి ఏటా ప్రముఖుల తో రంగస్థల , డివైన్ ఉత్సవాలు , ప్రాచీన దేవాలయాల పరిరక్షణ కోసం పురాతన దేవాలయాల దృశ్య రూపకాలు, పర్యాటకులకు 24 గంటల ఉచిత హెల్ప్ లైన్ ద్వార సమాచారం అందించడం , ఫెస్టివల్స్ సమయంలో పర్యావరణ హితమైన పద్ధతులకు సమాజం లో పెద్ద పీటవేయడం వారిని జాగృతపరచడం. మానవత్వం తో ఎన్నో సామజిక సేవలు, వృద్దులు , పిల్లలు , యువకులు ప్రతిఒక్కరికి ఏదో విదంగా సహాయం చేస్తూ, తల్లో నాలికల తమవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ , యువతకు ఉపాధి అవకాశాలకోసం నైపుణ్యమైన కంప్యూటర్ విద్యను అందిస్తూ , ఎవరికీ వారు వ్యక్తిగతంగా జీవనోపాధి పొందేలా శిక్షణ ఇస్తూ, వేలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి మేము సైతం అని నిరూపిస్తూ , యువ పారిశ్రామిక వేత్తలకు పర్యాటక రంగం ఎంతో ఉపయోగమని , 'ఎంపవర్మెంట్ టూరిజం' ద్వార కృత్రిమ మేధస్సు తో రాబోయే రోజుల్లో డిజిటల్ టూరిజంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోబోతున్నాయని , పర్యాటకం కొత్తపుంతలు తొక్కుతుందని ఈ రంగం లో విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ఇన్నోవేటివ్ టూరిజం ద్వార ప్రపంచ పర్యాటకులకు నిస్వార్ధ సేవలు అందిస్తున్నది , ప్రపంచం లో నే ఏకైక పర్యాటక స్వచ్ఛంద సంస్థగా భారత దేశ ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తికి ఎంతో దర్పినికత తో , పర్యాటక రంగానికి మార్గదర్శి గా డాక్టర్ మణి భూషణ్ గారి సేవలు అజరామరం. డాక్టర్ రేగిడి మణి భూషణ్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా కెరీర్ ప్రారంభించి చిన్నతనం నుండి ప్రకృతి పట్ల ఉన్న మక్కువతో ఫిలిం డైరెక్షన్ కోర్స్ చెన్నై నుండి నేర్చుకొని , పర్యాటకరంగం అభివృద్ధికి రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు పొందిన డాక్యుమెంటరీ ఫిలిమ్స్ తయారుచేసి , విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ అనే టూరిజం స్వచ్ఛంద సంస్థ ద్వారా పర్యాటక అభివృద్ధికి కావలసిన సేవలను అందిస్తూ ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు , మానవతా వాది, ప్రకృతి ప్రేమికుడు, ప్రపంచ పర్యాటకుల మన్ననలు పొందిన ఇన్నోవేటివ్ డైరెక్టర్ , ఉత్తమ ఎన్ జి ఓ గా ప్రేమను పంచుతున్న మహనీయ సేవ రారాజు. అయన చేసిన ఎన్నో ఏళ్ళ వినూత్న పర్యాటక సేవలకు గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారి నుండి సేవలకు గుర్తింపు లభించింది. పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు భవిష్యత్తులో భాగస్వామ్యానికి అపూర్వ అవకాశం, గౌరవం దక్కిందని తెలిపారు .

ఈ సందర్భంగా ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం శుభాకాంక్షలు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ యాజమాన్యానికి, డాక్టర్ మణి భూషణ్ ని ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు.

## 37 ఏళ్ళ తరువాత కలుసుకొన్న పూర్వ విద్యార్థులు..

### చిన్ననాటి ముచ్చట్లతో ఆనందక్షణాలు

రాజవొమ్మంగి మనం న్యూస్ :మండలంలోని జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987..88 సం. లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 37 ఏళ్ళు తరువాత గురువారం అదే పాఠశాలలో కలుసుకొన్నారు. వారి కలయికలో ఆనందానికి అవధులు లేవు. ఎలా ఉన్నావు ఏమి చేస్తున్నావంటూ ఒకరినొకరు పలుకరించుకొన్నారు. కేరళ, హైద్రాబాద్, పలుప్రాంతాల నుండి వచ్చారు. పాఠశాలలో చదివేరోజుల్లో అప్పటి ఉపాధ్యాయులు బోధన సమయంలో ముచ్చట్లుతో ఆహ్లాదంగా గడిపారు. భోజనాలను చేసి శివరాత్రి ఉత్సవాలకు వెళ్లి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామిని దర్శించుకొన్నారు. జలపాతాలను చూసి తిరిగి జడ్డంగి ప్రధాన రహదారికి చేరుకొని స్వస్థ లాలకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో పి. సత్యనారాయణ, ఎస్. బుజ్జి, టి. వి.



ఎస్. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, లలిత, హేమలత, ఎన్. వెంకట పద్మజ, శేషారత్నం, జాన్సీ, శ్రీలక్ష్మి, వెంకటరమణ, యం.రాజు, కొండలరావు, జనార్ధన్, సురేష్ బాబు, రమేష్, దుర్గాప్రసాద్, వసంతరాయుడు, పైడిరాజు, విగ్నేశ్వరావు, జగపతి పాల్గొన్నారు.

## సమ్మర్ క్రాస్ కార్యక్రమం ద్వారా బోరుబావి మరమ్మతులు

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 27 (మనం న్యూస్):అల్లూరి జిల్లా ముంచంగిపట్టు మండల కేంద్రంలో ఐటీడీఏ క్వాటర్స్ లో ఇటీవల మరమ్మతులకు గురైన బోరు బావిని సమ్మర్ క్రాస్ లో భాగంగా స్థానిక ఇన్చార్జ్ ఎంపీడీవో వి సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో గురువారం మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 23 పంచాయతీ పరిధిలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సమ్మర్ క్రాస్ కార్యక్రమం ద్వారా బోరుబావిలను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దీంట్లో భాగంగానే స్థానిక ఐటీడీఏ క్వార్టర్స్ లో మరమ్మత్తులకు గురైన బోరుబావిని బోర్ మెకానిక్ సహాయంతో మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. మండల ప్రజలు తమ తమ గ్రామంలో మరమ్మతులకు గురైన బోరులు ఉంటే ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. మెకానికల సహాయంతో మరమ్మత్తులకు గురైన బోరుబావులను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరు మెకానిక్ వెంగడ రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## విలేకరిపై భౌతిక దాడి, హత్యయత్నం

డుంబ్రిగూడ, ఫిబ్రవరి 27. మనం న్యూస్ : అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం విలేఖరి పై భౌతిక దాడి జరిగింది. డుంబ్రిగుడ మండలం సొవ్వ పంచాయతీ కొరంజిగూడ గ్రామం లో నివసిస్తున్న విలేఖరి జన్ని రాంబాబు ప్రైమ్9 న్యూస్ ఛానల్ లో అరకు రిపోర్టర్ గా పని చేస్తున్నారు. గ్రామం లో మంజూరు అయినటువంటి వీధి దీపాలు, సంక్షేమ నిధులు కై డుంబ్రిగూడ రిపోర్టర్లు చేత వార్తలు రాయిస్తున్నావని దురబాషలాడుతూ దాడికి పాల్పడ్డారు. వైసీపీ కి చెందిన వ్యక్తి దురాబాషలాడుతూ కూటమి లో మూడు పార్టీలు ఉంటే మాత్రం నన్నేమి చేయలేరు అంటూ సదరు రిపోర్టర్ రాంబాబుపై దాడి చేసారు. సొవ్వ పంచాయతీ పరిధిలో పూర్తిస్థాయిలో కరెంట్ బల్బులు లేవని స్థానికులు అంటున్నా సరే పట్టించుకోకుండా మీడియా వ్యక్తి పై దాడి సరి కాదని ప్రాంతీయులు దాడిని ఖండించారు. సొవ్వ పంచాయితీ సర్పంచ్ పాండోయి సొయిత కొడుకు అశోక్ కుమార్, రిపోర్టర్ జన్ని రాంబాబు పై హత్య ప్రయత్నంను పలు జర్నలిస్టు సంఘాలు ఖండించాయి. రాంబాబు వారి వద్దనుండి తప్పించుకుని అరకు వేలి ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. డుంబ్రిగూడ పోలీసులు బాధితుని వద్దకు చేరుకొని దాడికి పాల్పడిన నిందితుడి వివరాలను సేకరించారు. సి.ఐ. ఎల్ హిమగిరి ఆధ్వర్యంలో డుంబ్రిగూడ ఎస్సై పాపి నాయుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.








## రంప కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డి.ఎస్.పి దంపతులు

రంపచోడవరం :మనంన్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం రంపలో అతి పురాతన శివాలయం లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అత్యంత ఘనంగా శ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామివార్ల కళ్యాణం, అర్చకులు గొడవర్తిప్రసన్న కుమార్ శర్మ ఆధ్వర్యంలో డిఎస్పి, జీ ఎస్ . ప్రశాంత్ దంపతులు, రాజవంశ దంపతులు, నరసింహరాజు దంపతులు.ఇంకొక విశేషం ఏమనగా భక్తులు అందరికి అవకాశం కలిగడం. ఈ కార్యక్రమం అంతయు దగ్గర ఉండి అలంకరణ తో పాటు అనేక సేవలు అందించిన సీతంశెట్టి చిన్నోడు బృందం ధర్మ ప్రచార భక్త మండలి వారికికృతజ్ఞతలుతెపుపుకుంటూ ఈ.. సేవలో పాల్గొనే భాగ్యం మా.. దంపతులకు చోటు కల్పించిన ఆలయ అర్చకులుకి ధన్యవాదములు.

# దేవీపట్నంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఓటింగ్

**తహసిల్దార్ కే,సత్యనారాయణ**

**దేవీపట్నంలో 75% నమోదైన పోలింగ్**



దేవీపట్నం:మనంన్యూస్: ఫిబ్రవరి 27: రంపచోడవరం నియోజకవర్గంలోని దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ పిఎస్ నెంబర్ 12 పోలింగ్ కేంద్రం నందు జరిగిన పట్టభద్రుల గ్రాడ్యుట్స్ ఎమ్మెల్సీ ఓటింగ్ శాతం 75. 34 నమోదవడం జరిగిందని ఉదయం 8 గంటల నుంచి నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ లో 430 మంది ఓటర్లకు గాను 324 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని దీనిలో 190 పురుషులు, 134 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని పోలింగ్ కేంద్రం వద్ద ఏ టువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్స్ఐ కే, షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు పటిష్టంగా నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ కే, సత్యనారాయణ తెలియజేశారు మొత్తం ఓటింగ్ 324 మంది వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి సురేష్ తెలియజేశారు పటిష్టమైన పోలీసు భద్రత మధ్య సీలు వేసిన ఓటింగ్ బాక్సులను ఎన్నికల పర్యవేక్షణ అధికారి సిడిపిఓ,డి.సంధ్యారాణి, ఎస్ఐ కే, షరీఫ్ ఎన్నికల అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో రంపచోడవరం తరలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి, వీఆర్వో ఉదయ్ కాంత్, మండల రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన ఇంకా మారని గిరిజన గ్రామాలు, రోడ్లు!

**అష్ట కష్టాలు పడుతున్న పెనికలపాడు గిరిజన ప్రజలు**

రంపచోడవరం: మనంన్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధి రంపచోడవరం మండలం భీరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పది కిలోమీటర్లు దూరం లో ఉన్నా పెనికలపాడు గ్రామం ఈ గ్రామం నుండి దిరిశినపల్లి, నరసాపురం గ్రామాలకు మీదగా వెళ్లే రోడ్డు అద్వాన స్థితిలో తయారయింది. తరాలు మారిన ప్రభుత్వాలు మారిన, గిరిజనులు నివసిస్తున్న ఇటువంటి గ్రామాలలో రోడ్లు మాత్రం మారడం లేదు కనీసం ఈ గ్రామంలో పసి పిల్లలకు పౌష్టికాహారం అందించవలసిన అంగన్వాడి కేంద్రం కూడా లేదు పిల్లలకు విద్యా చెప్పడానికి పాఠశాల లేదు, త్రాగడానికి

సరేనా మంచినీరు సదుపాయం కూడా లేకపోవడం. విడ్డూరంగా ఉంది.ఇక్కడ గ్రామ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న... ఇప్పటికీ స్పందించని ప్రభుత్వం!

అందుకు ఇక్కడ నివసించే గిరిజనులు మాత్రం హాస్పిటల్ వెళ్లాలంటే ఏడు కిలోమీటర్లు నరసాపురం వెళ్లాలి, విద్యా బోధన కోసం వెళ్లాలంటే ఐదు కిలోమీటర్లు దిరిశినపల్లి వెళ్లాలి కాలినడకతో..వర్షాకాలం వస్తే రాకపోకలు అంతరాయం కలుగుతుంది.దీనిపై వెంటనే జిల్లా అధికారులు, మరియు ₹ఐటిడిఏ₹ వారు స్పందించాలని.. స్థానికులు కోరుతున్నారు.







## రాజయ్యపేట గ్రామంలో ఘనంగా నూకతాత జాతర

నక్కపల్లి ఫిబ్రవరి 27 మనం న్యూస్.: నక్కపల్లి మండలం రాజీవ్ పేట గ్రామంలోని నూకతాత సంబరం సంబరాలు అంటింది. ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు ప్రతిఏటా శివరాత్రి తరువాత రోజున ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ.పూర్వీకుల నుండి మత్స్యకారులు నూకతాతను కులదైవంగా భావిస్తారు. నూకతాత జాతరలో పాల్గొన్న హోం మంత్రి వంగలపూడి అనిత.నూకతాతకు ప్రత్యేక పూజులు చేసి,మొక్కు తీర్చుకున్న హోం మంత్రి అనిత. దేవతామూర్తుల ఆశీస్సుల పొందిన హోం మంత్రి అనిత. భక్తులు నిద్రించి ఉండగా వారిపై నుంచి పూజారి నడిచి వెళ్లడం ఆనవాయితీగా వస్తున్నది. నూకతాత ఆశీస్సులు తీసుకుంటే మత్స్యకారులకు ఎంతో మేలు జరుగుతుందని భావిస్తారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొబ్బెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## గంగవరంలో ప్రశాంతంగా ఎన్నికలు

గంగవరం :మనంన్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరంలో గురువారం నాడు ప్రభుత్వ ఆశ్రమ గరల్స్ పాఠశాల, గంగవరం నందు జరిగిన ఈస్ట్ వెస్ట్ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో మొత్తం 326 ఓట్లకు గాను 256 మంది ఓటు హక్కువినియోగించుకున్నారు.

ఇందులో పురుషులు 154 మంది, స్త్రీలు 102 మంది ఓటుహక్కువినియోగించుకున్నారు. మొత్తంగా 78.52% ఓటింగ్ నమోదైంది.అని తహసీల్దార్,గంగవరం.తహసీల్దార్ సిహెచ్. శ్రీనివాసరావు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అడ్డతీగల: మనం న్యూస్: ఏజెన్సీ రంపచోడవరం డివిజన్లోని అడ్డతీగల రాజవొమ్మంగి వై రామవరం మూడు మండలాల్లో విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాబ్రియల్ పేర్కొన్నారు వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని సూచించారు.

# ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 27 (మనం న్యూస్): అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గురువారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1 లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మొత్తం ఓటర్లు 61 మందికి గాను 53 మంది ఓటర్లు తమ ఓట్లు వినియోగించుకున్నారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పాడేరు ఎస్ఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓట్లు వేసేందుకు ఉదయం 8 గంటల నుండి ఓటర్లు సాయంత్రం 4 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసు



బందోబస్తు కార్యక్రమంలో ఏ ఎస్ ఐ తిరుపతి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.






## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం

నక్కపల్లి ఫిబ్రవరి 27 మనం న్యూస్. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగిందని తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నెంబర్ 101 మొత్తం ఓట్లు 54 కాగా 51 మంది ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలియజేశారు. ఇందులో పురుషులు 33 మంది మహిళలు 18 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మేరకు మధ్యాహ్నం పోలింగ్ బూత్ ను తాసిల్దార్ నరసింహమూర్తి పరిశీలించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఏ విధమైన ఆటంకం లేకుండా ఓటింగ్ జరిగిందని కొత్తిమీర ఎన్నిక ప్రశాంతంగా జరిగిందని తెలియజేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్

అడ్డతీగల: మనం న్యూస్: ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగల లో గురువారం ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది మండలం మొత్తం మీద 475 మంది పట్టభద్రులు ఉండగా సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసేనాటికి 377 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 98 మంది పట్టభద్రులు పోలింగ్కి దూరంగా ఉన్నారు. మొత్తంగా 79 శాతం పోలింగ్ నమోదయినట్లు అడ్డతీగల తహసిల్దార్ సూర్యారావు పేర్కొన్నారు 240 మంది పురుషులు 137 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు అయితే ఈ పోలింగ్లో కూటమి అభ్యర్థి పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోలింగ్ జరిగినట్లు తెలియ వచ్చింది. రాజవొమ్మంగి మండలంలో తన ఓటు హక్కును వినియోగించుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో అడ్డతీగల జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద జరుగుతున్న పోలింగ్ సరలిని పరిశీలించడంతోపాటు కూటమి అభ్యర్థి విజయానికి అహర్నిశలు పాటుపడుతున్న కూటమి నేతలను కలిసి పోలింగ్ సరళి పై ఆరా తీశారు.



## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎన్నికల పోలింగ్

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన, జమాల్ ఖాన్,మువ్వా శ్రీనివాస్

ఎటపాక: ఫిబ్రవరి 27 మనం న్యూ::ఏజెన్సీ ప్రాంతంలో పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద బార్లు తీరారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్, అరకు పార్లమెంటు అధికారి ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు,పోలింగ్ శాతని పరిశీలించి, పోలింగ్ జరుగుతున్న తిరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ గెలుపు ఖాయమని, కూటమి శ్రేణులు, సమన్వయంతో సమిష్టిగా పని చేయడం హర్షనీయమని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ,రైతు సంఘం అధ్యక్షులు కిలారి వెంకన్న,నాలుగు మండలాల క్లస్టర్ ఇంచార్జి మాచినేని రాజేష్, చెన్న రెడ్డి, సురేష్,మువ్వా రాము, పసుపులేటి రాంబాబు, దాడి ప్రవీణ్, అనుగోజ్ మురళి , తదితరులు పాల్గొన్నారు.





## యన్ఆర్ఈజిఎస్ సిబ్బందికి వారాంతపు సమీక్ష సమావేశం

### ఏపీవో ప్రకాష్

గంగవరం:మనంన్యూస్: గంగవరం మండలం లో గురువారం నాడు యన్ఆర్ఈజిఎస్ సిబ్బందికి వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించ బడినది.

ఈ సమావేశం లో చర్చించిన అంశములు;

1) 60 రోజులు పూర్తి చేసుకున్న అన్ని జాబ్ కార్డు దారులు లు 100 రోజులు పూర్తి చేసుకునే లా మొబైల్స్ చేసి పనికి తీసుకొని రావలెను.

2) ఫిజికల్ కంప్లీట్ లో వున్న 100 ఫార్మ్బాండ్ లు కాక మిగిలిన 68 ఫార్మ్బాండ్ లు అన్ని మార్చ్ 10 వ తేదీ కి పని పూర్తి అయ్యే టట్టు చూడవలెను

3) సోక్ పిట్ లు అన్ని గ్రౌండింగ్ చేసిన వాటిని పని పూర్తి చేసి కంప్లీట్ చెయినచవలయును.

4)60-99 రోజుల మధ్య ఉన్న జాబ్ కార్డు దారులు అందరికీ 100 రోజులు పని పూర్తి అయ్యే టట్టు చూడవలెను.

పై విషయాల లో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకో బడును అని అందరి నీ హెచ్చరించడం జరిగింది.